## మూడో రోజు 25 నామినేషన్లు దాఖలు..

ఖలీల్‌వాడి/ కామారెడ్డి, నవంబర్ 6 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మూడో రోజైన సోమవారం మొత్తం 25 నామినేషన్లు దాఖలయ్యాయి. నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 11 నామినేషన్లు వచ్చినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్‌లో గంగాధర్ (స్వతంత్ర), ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ నుంచి సాయన్న, బోధన్ నుంచి షర్జీల్ పర్వేజ్ (ఏఐఎంఐఎం), మోహన్‌రెడ్డి (బీజేపీ), బాన్సువాడ నుంచి భాస్కర్ (స్వతంత్ర), బాలరాజు కాసుల (కాంగ్రెస్), కాసుల రోహిత్ (కాంగ్రెస్), నిజామాబాద్ అర్బన్‌లో మహ్మద్ జహీరుద్దీన్ (స్వతంత్ర), షబ్బీర్‌అలీ (కాంగ్రెస్), బాల్కొండ నియోజకవర్గంలో ధర్మసమాజ్ పార్టీ నుంచి భోజన్న, సునీల్‌కుమార్ (కాంగ్రెస్), వేముల ప్రశాంత్‌రెడ్డి (బీఆర్‌ఎస్) నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ రూరల్ నుంచి ఒక్క నామి నేషన్ కూడా దాఖలు కాలేదు.

**కామారెడ్డిలో 14 దాఖలు..**

కామారెడ్డి నియోజకర్గంలోని మూడు నియోజకవర్గాల్లో సోమవారం 14 నామినేషన్లు దాఖలు అయ్యాయని కలెక్టర్ జితేశ్ పాటిల్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో అరుణతార (బీజేపీ), ఎల్లారెడ్డిలో మైతారి సంజీవులు (స్వతంత్ర) నామినేషన్ దాఖలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో మడిశెట్టి తిరుపతి (స్వతంత్ర) రెండు సెట్ల నామినేషన్ వేశారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డి (బీజేపీ), ఊడ్తవార్ సురేశ్ గౌడ్(బీఎస్పీ), ఉగ్రవాయి బోలేశ్వర్ (ధర్మ సమాజ్ పార్టీ), షేక్ అబ్దుల్ వాహెద్ (ఆల్ ఇండియా మజిల్స్, ఇంక్విలాల్ ఇ–మిల్లత్), మహేందర్ రెడ్డి, పంజెర్ల, వెంకటరావు, కలరామ్ అశోక్ వర్దన్, భార్గవి మంగిలిపల్లి, బరిగేలా శివ, కంతె సాయన్న స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మొత్తం మూడు రోజుల నుంచి 25 నామినేషన్లు దాఖలు అయ్యాయని అన్నారు.

## తనిఖీల్లో రూ.25.73లక్షల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

నిజామాబాద్ క్రైం, నవంబర్ 6 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమంగా మద్యం, నగదును తరలించడాన్ని పూర్తిగా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సీపీ కల్మేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిజామాబాద్ డివిజన్ పరిధిలో ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నగర సీఐ నరహరి పర్యవేక్షణలో ఫోర్త్ టౌన్ ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి స్థానిక ఎల్లమ్మగుట్ట పరిధిలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోర దీపక్ అనే వ్యక్తి వద్ద రూ.25లక్షల73 వేలు నగదు లభించింది.

డబ్బుకు సంబంధించి అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదు మొత్తాన్ని ఐటీ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. నగదును పట్టుకోవడంలో కృషి చేసిన నగర సీఐ నరహరి, ఎస్సై సంజీవ్, సిబ్బంది రామకృష్ణ, రమేశ్‌లను ఏసీపీ కిరణ్ కుమార్ అభినందించారు.

## రూ.65.50లక్షల విలువ చేసే అల్ఫాజోలం పట్టివేత

### ఇద్దరు నిందితుల అరెస్టు.. బైకులు సీజ్



ఎక్సైజ్ శాఖ అధికారుల అదుపులో అల్ఫాజోలం తరలిస్తున్న నిందితులు

నిజామాబాద్ క్రైం, నవంబర్ 6 : నిజామాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ దాడులు నిర్వహించింది. కల్తీ కల్లు తయారీకి వినియోగించే అల్ఫాజోలం(మత్తు పదార్థం) రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేర కు కామారెడ్డి జిల్లా కేంద్రంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రమేశ్ గౌడ్, లింగేశ్వర్ అనే ఇద్దరిని తనిఖీ చేయగా వారి వద్ద రూ.65.50 లక్షల విలువ చేసే 6.5 కేజీల అల్ఫాజోలం లభించినట్లు తెలిపారు. అల్ఫాజోలం కేజీ ధర రూ.10లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ స్వప్న, హెడ్ కానిస్టేబు ళ్లు జగన్, నారాయణ రెడ్డి, కానిస్టేబుళ్లు శివ, ఆశ న్న, అమీద్, భోజన్న, మంజుల పాల్గొన్నారు. ఇద్ద రు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడంతో పాటు రెండు బైక్స్ సీజ్ చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ వెల్లడించారు.

# బీఆర్‌ఎస్‌ది బీసీల ప్రభుత్వం

- బీసీ కులగణనను బీజేపీ ఎందుకు చేపట్టడం లేదు
- ఓబీసీల జీవితాలతో ఆడుకుంటున్న మోదీ సర్కారు
- దేశంలో కాంగ్రెస్ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారింది
- ఎన్నికలప్పుడే బీసీలపై కాంగ్రెస్, బీజేపీలకు ఎనలేని ప్రేమ
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీజేపీ బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శుష్క, శూన్య నినాదంగా అభివర్ణించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలిగిపోవన్నారు. తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్‌కు అండగా నిలబడతారన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాలతో కలిసి సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై నేతలంతా మాట్లాడారు. ఎన్నికలు వచ్చినందునే ఇతర పార్టీలకు బీసీలపై ప్రేమ ఉప్పొంగుతుందన్నారు. కుల గణన అంటేనే ఒక అంటరాని అంశంగా బీజేపీ భావిస్తున్నదన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులను తెలుసుకుని అన్ని వర్గాలకు అవసరమైన పనులు చేస్తున్నారన్నారు. బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేకపోతున్నారో బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఎందుకు ప్రవేశ పెట్టడం లేదన్నారు. జాతీయ బీసీ కమిషన్‌ను నిర్వీర్యం చేయడం సరికాదని కల్వకుంట్ల కవిత సూచించారు. 2004లోనే బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను తీసుకుని నాటి ప్రధాని మ న్మోహన్ సింగ్‌ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రి త్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం సమర్పించారని, 20 ఏండ్లు గడిచినా కాంగ్రెస్, బీజేపీలు ఆ అంశంపై ఎందుకు మాట్లాడడం లేదన్నారు.

**షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పారిపోయి వస్తుండు**

నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ నుంచి షబ్బీర్ అలీ పోటీపై స్పందిస్తూ కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్‌లో ఎలా చెల్లుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. కామారెడ్డి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తిని నిజామాబాద్‌లో ఆదరిద్దామా? అన్న దానిపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని ఇప్పుడు గణే శ్ గుప్తా చేతిలో ఓడిపోతారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కుల, మతాల మధ్య ఎలాచిచ్చు పెడుతున్నదో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు.



న్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మేలు చేయాలనే లక్ష్యంతో పని చేసిన వారు గతంలో ఎవ్వరూ కనిపించలేదని చెప్పారు. కేవలం కేసీఆర్ ఒక్కరే అట్టడుగు వర్గాల కోసం పాటుపడుతున్నారని చెప్పారు. ప్రజలంతా ఈసారి కూడా కారు గుర్తుకే ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి...



కాంగ్రెస్ పార్టీలో బీసీలకు స్థానమే లేదని 54 శాతం మంది బీసీలుంటే వారిచ్చిన సీట్ల సంఖ్య ఎంత అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ పెద్ద మనుషులు ఈ ప్రాంతాన్ని గతంలో 40 ఏండ్లు పరిపాలించినా 50 శాతం ఎమ్మెల్యేల టికెట్లు రాకపోవడానికి కారకులు ఎవరన్నారు. కుట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ కేసీఆర్‌కు మద్దతు తెలపడం ప్రస్తుతం చారిత్రక అవసరమని పొన్నాల వివరించారు. నిజామాబాద్ జిల్లా రోగాలను నయం చేసే పసుపు పంటకు ప్రసిద్ధి అని... రాజకీయ రుగ్మతలను పారదోలే విధంగా ప్రజలంతా ఓటుతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని పొన్నాల పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

**ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటల విద్యుత్**



దేశంలోనే ఏ రాష్ట్రంలో అమ లు కాని విధంగా 24 గంటల విద్యుత్ కేవలం తెలంగాణలో మాత్రమే రైతులకు అందిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కర్ణాటకలో రైతులకు కరెంట్ ఇస్తామని హామీలు ఇచ్చి అధికా రం చేపట్టిన కాంగ్రెస్ కేవలం నెలల వ్యవధిలోనే చే తులు ఎత్తేసే దుస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ లో బీసీ సమాజానికి కొండంత అండగా కేసీఆర్ నిలిచారన్నారు.కేంద్రం ప్రభుత్వం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తున్నదన్నారు.

**మంచి, చెడును గ్రహించాలి...**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా మంచీ చెడును గ్రహించాలని బీఆర్‌ఎస్ నేత, ముదిరాజ్ ముఖ్య నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొ

**వార్ వన్ సైడ్...**



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వార్ వన్ సైడే అన్నట్లుగా ఉన్నదని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గాంధీ భవన్ ఒక ప్రైవేట్ మాల్ మాదిరిగా మారిందన్నారు. మెగా సేల్ మాదిరిగానే అసెంబ్లీ స్థానాలకు టికెట్లు అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 9 నియోజకవర్గాల్లోనూ గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ చైర్మన్లు మార గంగారెడ్డి, రాజేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జిల్లా ఒలింపిక్స్ సంఘం ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు

### పరిశీలించిన బోధన్ ఎమ్మెల్యే షకీల్

బోధన్, నవంబర్ 6: బోధన్‌లో ఈనెల 15న ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా సీఎం కేసీఆర్ రాక సందర్భంగా పట్టణ శివారులోని నర్సాపూర్ హనుమాన్ మందిరం పక్కన ఉనన స్థలాన్ని సోమవారం బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ పరిశీలించారు. సభాస్థలం చదును చేసే పనులను ఎమ్మెల్యే షకీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ మాట్లాడుతూ బోధన్‌లో ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా ఈనెల 15న బోధన్‌కు సీఎం కేసీఆర్ రానున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయిస్తున్నామని ఆయన వివరించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తున్నామన్నారు. గ్రామాల వారీగా ప్రజలు భారీ సంఖ్యలో ఈ సభకు తరలించి, సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఆయన వెంట ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, ఎడపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు పోల మల్కారెడ్డి, బీఆర్‌ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, ఎడపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు, అంబం సర్పంచ్ పి.గంగాప్రసాద్, సీనియర్ నాయకులు మహ్మద్ మహమూద్, కేవీ సత్యం, ఎంఏ రజాక్, ఎం.ఎల్లయ్య యాదవ్, ఎండీ ఉస్మాన్ తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ సభాస్థలి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బోధన్ ఎమ్మెల్యే షకీల్